క్లుప్తంగా

క్రీడా దుస్తుల పంపిణీ


క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని చిల్లాపురం గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు ఆదివారం గ్రామ రామాలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు క్రీడా దుస్తులు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మల్లికంటి అనూషరేణుబాబు, కంచనపల్లి రమణశ్రీనివాస్, జాజుల నాగయ్య, మల్లికంటి అంజయ్య, అనుముల సతీష్, కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మోదాల చిన్న వెంకన్న, మాలోతు రవి, సైదయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

19న గిరిజన, ఆదివాసీ సమ్మేళన మహాసభ


కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

నాగార్జునసాగర్: విజయవాడలో ఈ నెల 19వ తేదీన జరగనున్న గిరిజన, ఆదివాసీ సమ్మేళన సభను జయప్రదం చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్ కోరారు. సభకు సంబంధించిన వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆదివారం హిల్ కాలనీలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో జీపీఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ సర్దార్‌నాయక్, జటావత్ వెంకటేష్, దీరావత్ రమేశ్ నాయక్, జటావత్ భూరోనాయక్, గోలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణిస్తే మంచి భవిష్యత్


మాట్లాడుతున్న చైర్మన్ మహమూద్‌అలీ

మిర్యాలగూడ : విద్యార్థులు కష్టపడి చదివి రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని మినా కళాశాల చైర్మన్ మహమూద్‌అలీ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెంలో గల మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కళాశాలలో ర్యాగింగ్‌కు తావులేదని. అలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షహలాబూతుల్, నలంద గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ వాషిమ్, వాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని మంత్రికి వినతి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గెజిటెడ్ అసోసియేషన్ నాయకులు

నల్లగొండ : తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరన్‌రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దీంతో మంత్రి స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బాలరాజ్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు చరిత, కోశాధికారి సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళల హక్కుల సాధనకు ఐద్వా పోరాటం

రామగిరి(నల్లగొండ) : మహిళల హక్కుల సాధనకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు పద్మావతి అన్నారు. నల్లగొండ మండలం చందనపల్లిలో ఐద్వా సభ్యత్వ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళ్తున్నప్పటికీ రెండో పౌరురాలిగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల నుంచి వృద్ధులపై ఘోరమైన అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. జనవరి నుంచి ఫిబ్రవరి నెల వరకు ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు చేపట్టి కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, జిల్లా కమిటీ సభ్యురాలు తంతేనపల్లి సైదమ్మ, మాజీ ఎంపీటీసీ రూపాని వెంకటమ్మ, గ్రామ మహిళలు పాలడుగు సైదమ్మ, రేణుక, అంజమ్మ, సుగుణమ్మ, సుప్రియ, సంధ్య పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జీవితం ఆదర్శం


హాలియాలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


దేవరకొండ: బీజేపీ ఆధ్వర్యంలో

హాలియా : అనుముల మండలంలోని నాయుడు పాలెం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా హాలియా పట్టణంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి చిత్రపటానికి వివేకానంద సేవా సమితి సభ్యుడు గుర్రం ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాయప్రోలు మురళీ శర్మ, నోముల నరేష్, సాయి చందు, మణి, రామాంజిరెడ్డి, వెంకటేష్, అఖిల్, సందీప్, మహేష్, విశ్రాంత ఏఎస్‌ఐ యడవెల్లి సోమశంకర్, రామకృష్ణా రావు, యడవెల్లి సునీత, యడవెల్లి రమేష్, మేగావత్ రామచంద్ర నాయక్, మణితేజ్, శాలిని, కృష్ణ తదితరులు ఉన్నారు.

దేవరకొండ: స్వామి వివేకానందుడి జీవితం ఆదర్శనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ అన్నారు. ఆదివారం బీజేపీ దేవరకొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో దేవరకొండలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి సురేష్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గుండాల అంజయ్య, నక్క వెంకటేష్, నేతాళ్ల వెంకటేష్, ఉప్పల వెంకటేష్, రవిప్రసాద్, జల్దా భాస్కర్, సహదేవ్, అజయ్, రవికుమార్, హరి, సైదులు, చంద్రీశ్వర్, రెడ్డి శంకర్ తదితరులున్నారు.

స్వామి వివేకానంద అసోసియేషన్ ఆధ్వర్యంలో..

స్వామి వివేకానంద మొబైల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దేవరకొండ పట్టణంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు నీలా సుమన్, విడియాల రవి, గుర్రం రామకృష్ణ, సముద్రాల శ్రీను, ముశిని అంజిబాబు, వినోద్, కిషన్, మహేష్, ప్రశాంత్, సురేష్ తదితరులున్నారు.


కొండమల్లేపల్లి : గుమ్మడవెల్లిలో..

స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం

కొండమల్లేపల్లి : స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు. కొండమల్లేపల్లిలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు జంగిటి మల్లేష్‌యాదవ్, భూతరాజు భరత్‌కుమార్, నెల్లికంటి గోపి, తారయ్య, గంట శ్రీను, వశ్యానాయక్, అంజినాయక్, రమేష్, విజయ్, మల్లేష్, శివలాల్, సంతోష్, ఉదయ్, చందు, అజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలి

చింతపల్లి: వివేకానందుడి అడుగుజాడల్లో యువత నడిచి దేశ ఔన్నత్యాన్ని పెంచాలని బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుకుడపు రామకృష్ణ, వెంకటరమణ, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ జహంగీర్, గజ్జ అభినవ్


హాలియా : వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మందా సైదులురావు గౌతమ్

మాసని సైదులు, కుందేల చెన్నయ్య, వనం మధు, కొణిదల శీను, ఎర్ర వెంకటయ్య, భిక్షం, పాలకూర రాజు, మల్లేష్, భాస్కర్, గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడవెల్లిలో జాతీయ యువజన దినోత్సవం

కొండమల్లేపల్లి : జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవెల్లి పాఠశాలలో ఆదివారం జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జన చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు షేక్ ఫయాజ్, కె.శంకర్, నరసింహ, మహేష్, బోడ యాదయ్య, ఆదిరాల రాము, బొడ్డుపల్లి సైదులు, బచ్చనబోయిన శ్రీను, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి

పెద్దఅడిశర్లపల్లి : స్వామి వివేకానంద జయంతి వేడుకలను పీఏపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా నల్లగొండ నిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ వెంకట్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్, జాన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద..


చింతపల్లి: నివాళులర్పిస్తున్న సముద్రాల నగేష్


పీఏపల్లిలో..

ఓటమి విజయానికి నాంది కావాలి


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

• మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ : ఓటమి విజయానికి నాంది కావాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ ఎన్జీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన కేవీఆర్ కప్ సీజన్ -1 క్రికెట్ పోటీల ముగింపు వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు, యువతకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గచ్చిబౌలిలో స్పోర్ట్ యూనివర్శిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. కేవీఆర్ కప్ సీజన్-1 క్రికెట్ నిర్వాహకులు నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి టీంను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి విజేతగా నిలిచిన ఎన్‌కేఎస్ జట్టుకు షీల్డ్, రూ. 1,00,116 , రన్నర్‌గా నిలిచిన స్టార్ 11 జట్టుకు షీల్డ్, రూ. 50,116లు, 3వ స్థానంలో నిలిచిన కేఏఆర్‌యు జట్టుకు షీల్డ్, రూ. 30,000, నాలుగో స్థానంలో నిలిచిన జట్టుకు షీల్డ్, రూ. 20,000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బాలు నాయక్, బీర్ల ఐలయ్య, లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, టీపీసీసీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రూప అశోక్ సుందర్, పానగల్ పీఏసీఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, ఇంతియాజ్ హుస్సేన్, రాకేష్, నరేందర్ యాదవ్, సాయి, ఉమర్ షరీఫ్, అశోక్, సుధాకర్ రావు, శివ పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్

రామగిరి(నల్లగొండ) : తెలంగాణ నేత్ర అవయవ బాడీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్లగొండ లయన్స్ క్లబ్ ఐడోనేషన్ కో ఆర్డినేటర్ చిరునోముల చంద్రశేఖర్ ఎన్నికయ్యాయారు. ఆదివారం హైదరాబాద్‌లో జనరల్ బాడీ సమావేశంలో ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానంతో పాటు అవయవదానం ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో జయశీల్‌కుమార్ ప్రతిభ


జయశీల్‌కుమార్

నల్లగొండ : నల్లగొండ జిల్లాకు చెందిన దాసరి జయశీల్ కుమార్ సూర్యాపేట జిల్లా కోదాడలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ 2025 పోటీల్లో 96 కేజీల విభాగంలో వరుసగా రెండు, మూడు స్థానాలను కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. జయశీల్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్ పోటీల్లో ప్రతిభ చూపడంపై పలువురు అభినందించారు.

సీఎం, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం

నల్లగొండ : పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేతన్నల అభయహస్తం, నేతన్న పొదుపు, (త్రిఫ్ట్ ఫండ్), నేతన్న భద్రత, నేతన్న భరోసా స్కీమ్‌లను ప్రకటించినందుకు చేనేత పవర్ లూమ్ కార్మికులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పాలాభిషేకం చేశారు. యోగానందం, చంద్రయ్య, వెంకన్న, ఉపేందర్, వెంకటేశం,గోవర్ధన్, రాజు, వెంకన్న, మణి, సతీష్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో 14 రకాల వస్తువులు అందించాలి

మిర్యాలగూడ అర్బన్: రేషన్ దుకాణాల ద్వారా 14రకాల నిత్యావసర వస్తువులు అందించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన ప్రభుత్వాన్ని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంతోపాటు నిత్యావసర వస్తువులు రేషన్ దుకాణాల ద్వారా అందించాలని కోరుతూ ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఐద్వా సభ్యులు కంచర్ల ఊర్మిల, దీప, నాగేశ్వరి, సైదమ్మ, సుల్తానా, జరీనా పాల్గొన్నారు.

50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ అర్బన్: టాటా ఏస్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్‌ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ వద్ద వన్‌టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా.. టాటా ఏస్ వాహనాన్ని ఆపి పరిశీలించగా అందులో 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనం డ్రైవర్‌ను విచారించగా బియ్యం లోడు చేసుకుని ఈదులగూడ చౌరస్తాలో వేచి ఉండాలని తనకు సూచించారని పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

దేవరకొండలో 30 క్వింటాళ్లు..

దేవరకొండ: అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం తెల్లవారుజామున దేవరకొండ పోలీసులు పట్టుకున్నారు. దేవరకొండ నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి వైపు బొలేరో వాహనంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ వద్ద పోలీసులు వాహనాన్ని తనిఖీ చేసి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నర్సింహులు, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్‌ను ఆదివారం లిఫ్ట్ మార్కెట్ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు, తిరందాసు యాదగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పద్మశాలీల సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్న సంఘం భవనాన్ని ప్రతి ఒక్క పద్మశాలి కుల బాంధవులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విశ్వకుమార్, రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి యాదగిరేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సాయి రాజ్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వెంకటశ్రీనివాస్, వెంకటేశం, వెంకటపతి, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఈగ వెంకటేశ్వర్లు

యువత క్రీడల్లో రాణించి గుర్తింపు పొందాలి

• మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎస్‌వీఆర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌వీఆర్ క్రికెట్ క్లబ్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వల్ల యువకుల్లో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, నిర్వాహకులు అశోక్‌నాయక్, కౌన్సిలర్లు నర్సిరెడ్డి, రవినాయక్, వెంకన్న, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, పీపీ శ్రీధర్‌గౌడ్, నాయకులు ధనావత్ నాగునాయక్, గడగోజు అశోక్‌చారి, గుడిపాటి కృష్ణ, దాసరి భీమేష్, లక్ష్మణ్, శ్రీధర్, నాని తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి

మిర్యాలగూడ : ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో పాలిమేడు ఆశ్రమం స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొని అయ్యప్ప మాలధారులకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాలిమేడు ఆశ్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని విద్యార్థులు.. ఉచితంగా పంపిణీ చేసే ఎగ్జామ్ ప్యాడ్‌లతో తులాభారం వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాలధారులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ : బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్, ఎంపీడీఓ శంకర్‌నాయక్, లాలునాయక్, కోట్యానాయక్, అరుణ, బద్దు, రమేష్,సేవాలాల్, మాతృనాయక్, రాగ్యానాయక్, బిక్కు, శంకర్ నాయక్, రవి, భీమ్లానాయక్, సీతారాంనాయక్, హమీద్, అస్లాం, బెజ్జ సాయి పాల్గొన్నారు.


క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నేతాజీ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

మిర్యాలగూడ అర్బన్: నేతాజీ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ టోర్నీలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గాదె అనిమిరెడ్డి, ఎల్ఐసీ ఆఫీసర్ బద్రునాయక్, పదిళ్ల సైదులు, రంగారెడ్డి, నాగరాజు, లింగారెడ్డి, విజ్, వెంకన్న, సావిత్రి, కాశియాదవ్, పుల్లయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

భోగి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు భోగి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ ప్రతి ఒక్కరి ఇంట్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

మిర్యాలగూడ అర్బన్: విశ్వహిందూ, మాతృశక్తి పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో సంక్రాంతి సామాజిక ఉత్సవం నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విభాగ్ కార్యదర్శి గంజి సుధాకర్, మాతృశక్తి జిల్లా సంయోజిక నీలిమరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బంటు సైదులు, పోల యాదయ్య, రాపార్తి శ్రీనివాస్, మచ్చ గిరి, అనిత, ధనలక్ష్మి, జానకి, సుమతి, పద్మ, యామిని, సరస్వతి, శ్రీదేవి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

హాలియా : సీఐటీయూ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలోని 12వ వార్డులో ఆదివారం మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు దాతలు అప్పారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీను, మారం రవీందర్, హరిలాల్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, రేవల్లి వెంకటేశ్వర్లు, కాట్నం వెంకన్న, రెడ్డిమల్ల సురేష్, ఖాసీం, పాదిల వెంకన్న, కారంపూడి ధనమ్మ, జటావత్ రవినాయక్, సంజీవ తదితరులు ఉన్నారు.


హాలియా: బహుమతులు అందజేస్తున్న రవీందర్


బహుమతులు అందుకుంటున్న మహిళలు

గోదారంగనాథులకు మంగళ స్నానాలు

మిర్యాలగూడ అర్బన్: ధనుర్మాస వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయిదత్త ఆశ్రమం అష్టలక్ష్మి మందిరంలో ఆదివారం గోదారంగనాథుల స్వామి వారి కల్యాణం సందర్భంగా మంగళస్నానాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిరుప్పావై పారాయణం చేశారు. కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రతాప్, నరేందర్‌రెడ్డి, మట్టయ్య, జానకిరాముడు, శ్రీనివాసబాబు, విక్రమ్, పద్మ, సీత, భవాని, కళ్యాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.


పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చిన్నపాక లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదివారం నిడమనూరు మండల కేంద్రంలో సీపీఎం కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కొమండ్ల గురువయ్య, బాలనారాయణ, ముత్యాలు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో వాహనాల రద్దీ


కొండమల్లేపల్లిలో వాహన రద్దీ..

కొండమల్లేపల్లి : సంక్రాంతి సందర్భంగా కొండమల్లేపల్లిలో సందడి నెలకొంది. హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై కొండమల్లేపల్లి మీదుగా ఆంధ్రా ప్రాంతానికి ప్రజలు వెళ్తుండడంతో ఆదివారం తీవ్ర రద్దీ నెలకొంది. కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడింది. మరోవైపు కొండమల్లేపల్లిలో సంత కావడం, ఆర్టీసీ బస్సులతోపాటు ప్రైవేటు వాహనాలతో కొండమల్లేపల్లి రోడ్లు ప్రయాణికులతో కిటకిటలాడాయి.